# వాస్తవం

డెయిలీ. కామ్

నిజం నిర్భయంగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం 24.10.2025 ఎడిటర్:ఎం.కృష్ణా రెడ్డి (కె.ఆర్)



**కావలెను**

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

# విలేకర్లు కావలెను

స్వంత ప్రింటింగ్ ఎడిషన్లతో
అత్యధిక సర్క్యులేషన్‌తో
ఎస్సార్కే గ్రూపు సంస్థల ఛైర్మెన్
బండారి మారుతి సారథ్యంలో
అక్షర యోధుడు
కె.ఆర్ సంపాదకత్వంలో

ప్రారంభమైన

తెలుగు దిన పత్రిక

జనం పవర్‌కు

జిల్లా స్టాపర్లు,
నియోజకవర్గ ఇన్‌ఛార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను

8074124190 కి వాట్సాప్ చేయండి









TELTEL/2016/69862

# జనం పవర్

తెలుగు దినపత్రిక

# జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన జైపూర్ గురుకుల విద్యార్థి

వాస్తవం : జైపూర్




తెలంగాణ అత్య పత్య అసోసియేషన్ అక్టోబర్ 10 నుంచి 12 వరకు రామదుర్గ కర్ణాటక జరిగిన అత్య పత్య 38వ మెన్స్ నేషనల్ ఛాంపియన్ షిప్ బాయ్స్ అండ్ గర్ల్స్ 2025 పోటీల్లో ప్రతిభ కనబరిచిన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థి కొత్త పల్లి సాత్విక్ ఇంటర్ 1 ఇయర్ ఎంపీసీ చదువుతున్నాడు,ఇటీవల కర్ణాటక లో జాతీయస్థాయి బాలబాలికల మెన్స్‌ఉమెన్స్ అత్య పత్య పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనపరిచాడు.అని ప్రిన్సిపాల్ కోల నాగేశ్వర రావు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనపరచడం చాలా గర్వించదగ్గ విషయం అని వ్యాయామ ఉపాధ్యాయులు.గాంధార్ల సంతోష్ పిడి,రత్నం శ్రీనివాస్ పి ఈ టి కొనియాడారు.వీరిని సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్రవంతి,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మహిపాల్,హౌస్ మాస్టర్ మహేష్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# టీబీ రహిత సమాజమే లక్ష్యం

డిఎం అండ్ హెచ్ ఓ రజిత



వాస్తవం : ముస్తాబాద్

పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముస్తాబాద్ మండల వైద్యాధికారిణి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 60 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్, (పౌష్టికాహార కిట్లు) పంపిణీ చేశారు.టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకోవడానికి సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా .రజిత పిలుపు మేరకు , పీపుల్స్ హాస్పిటల్ అధినేతలు డాక్టర్లు చింతోజు రాజారామ్,చింతోజు శంకర్,చింతోజు నారాయణ లు 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రిషన్ ఫుడ్ కొరకు 6 నెలల పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/-విలువ గల పప్పు,నూనె,గోధుమ పిండి,ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డా. అఫీజ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ని డాక్టర్ డా,రజిత టీబీపీఓ అనిత,డా, సంపత్, డా,రామకృష్ణ,టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టీ ఎస్,టీబి నోడల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

నిందితుల తరఫున న్యాయవాదులు వకాలత్ చేయొద్దు

వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం

వాస్తవం : వేములవాడ



సిరిసిల్ల కోర్టు సీనియర్ న్యాయవాది వరద మారుతి పై ఈ నెల 17 న జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు జూనియర్, సీనియర్ కోర్టు విధులు బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుడిసె సదానందం మాట్లాడుతూ.. న్యాయవాదిపై దాడికి పాల్పడిన నిందితుల తరఫున న్యాయవాదులు కోర్టులో వకాలాత్ దాఖలు చేయొద్దని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్,రేగుల దేవేందర్,విద్యాసాగర్ రావు,పొత్తూరు అనిల్ కుమార్,పిట్టల మనోహర్,కమటం అంజయ్య,మాదాసు దేవయ్య,పర్లపెల్లి అంజయ్య,నక్క దివాకర్,నాగుల సంపత్ గౌడ్,గొంటి శంకర్,రేగుల రాజకుమార్,జెట్టి శేఖర్, భీమ మహేష్ బాబు, కనికరపు శ్రీనివాస్, వర్లకొండ శ్రీకాంత్, యామ తిరుపతి, నేదురి అభిలాష్, గుడిపల్లి మహేష్, ఉల్లెందుల అనిల్, పొత్తూరి జనార్దన్,, వెంకటేష్, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ, నాయిమా నాసారి, పడిగెల మమత, మొగిలీ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

# లాప్ టాప్ వితరణ



వాస్తవం : సిరిసిల్ల

వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల ఎన్జీవో శుక్లా తరపున లాప్ టాప్ కంప్యూటర్ విరాళం చేశారు. వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షతన ఝాన్సీ శుక్ల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గోరికారి శివాని వేములవాడ నివాసితురాలికి గురువారం లాప్టాప్ అందజేశారు శివాని తన తండ్రిని కరోనా సమయంలో కోల్పోవడం జరిగింది . ప్రస్తుతం అమ్మాయి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ చదువుతున్నది. తనకి చదువులో సహాయకారిగా కంప్యూటర్ అవసరమని వారి బాబాయ్ రాము పలుగురికి విజ్ఞప్తి చేయడంతో స్పందించిన వెల్ఫేర్ సొసైటీ అమ్మాయికి లాప్టాప్ ను విరాళంగా అందించారు. వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్లకు డాక్టర్ శిరీష కూడా తమ వంతు సహాయం అందించారు. వారికి కూడా వెల్ఫేర్ సొసైటీ సిరిసిల్ల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మాయి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు చేరుకొని మరి కొంతమందికి సేవలు అందించాలని సొసైటీ వ్యవస్థాపకురాలు ఝాన్సీ శుక్లా,శాంతి ప్రకాష్ శుక్లాలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం, ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు. -

# దళారులను నమ్మి మోసపోవద్దు

ఇల్లంతకుంట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్

మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు

వాస్తవం : ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల,నారెడ్డిపల్లె, రంగంపేట,కంది కట్కూరు,వల్లంపట్ల,కిష్టరావుపల్లె, ఓగులాపూర్,గుడేపల్లి,అంతగిరి,సిరికొండ,తెనుగువని పల్లె, దాచారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాగందుల ప్రసాద్ .ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వరి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామ ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్ అన్నరు.ఈ ఏడాది ధాన్యం మద్దతు ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిందని, ఏ గ్రేడ్ రకం క్వింటా రూ.2,389, సాధారణ రకం రూ.2,369కు కొనుగోలు చేయాలని నిర్దేశించిన దృష్ట్యా దీని ప్రకారమే కొనుగోళ్లు చేపడుతున్నామన్నారు. వర్షాల సాకుతో దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే లబ్ధిపొందాలన్నారు.దళారుల మోసాలకు గురికావొద్దని ఆయన రైతులను కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లత మంగేశ్వర్, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మచ్చ రాజేశం,తాట్ల వీరేశం,రజినీకాంత్,నర్సింగం,మండల మహిళ అధ్యక్షురాలు జ్యోతి,కరుణ,ఎలుక అనిల్, ఆంజినేయులు,తిరుపతి,తిలక్,భాస్కర్ రెడ్డి ఐకేపీ సీసీ,సి ఎ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులు, హమాలీలు,పాల్గొన్నారు.

# పదోన్నతుల్లో మిగిలిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను భర్తీ చేయాలి



బిసిటిఏరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ డిమాండ్‌బి

వాస్తవం : సిరిసిల్ల

ఉపాధ్యాయుల పదోన్నతుల్లో మిగిలిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను ప్రభుత్వం భర్తీ చేయాలని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు.సిరిసిల్లలో గురువారం ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ సిరిసిల్లలో మాట్లాడుతూ...పదోన్నతులలో అన్ని సబ్జెక్టుల లో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ నాన్ జాయినింగ్ ఖాళీ పోస్టులను అర్హత కలిగిన వారితో వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిసిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్కుర్తి లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం,జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల సుధాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాటికొండ కృష్ణ హరి, మండల అధ్యక్షులు కాలేరు రాజన్న,రాజేశం,రాజు, శ్రీనివాస్,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

**ఇంచార్జి కలెక్టర్‌గా సైతం**
**సెలవులో వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం హరిత**
**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



రాజన్న సిరిసిల్ల జిల్లాస్థానికసంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో రాంరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయం మెట్ల వద్ద పేదలకు, భక్తులకు అన్నదానం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**
**వాస్తవం : వేములవాడ**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1644 వ రోజుగా గురువారం వేములవాడ రాజన్న ఆలయం వద్ద 100 మంది పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా కోహెడ రాము శర్మ- కీర్తన దంపతులు, నెరేళ్ళ రాజు -లావణ్య దంపతులు, మాటేటి సమ్మయ్య- గాయత్రి దంపతులు, శాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు- ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్ళు ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వ హించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 9246939388 నంబర్ కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, గొంగళ్ల రవికుమార్, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, పసుల శ్రీధ ర్, గొట్టం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ ఫార్మర్‌ను

# ప్రారంభించినఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం సుమారు4 లక్షల 50వేల రూపాయలతో ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్.ఎస్కె సాబేరా బేగం.సెస్ డైరక్టర్ కృష్ణ హరి. ప్రారంభించారు ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలోని బాలసంతుల కాలనీలో 18 ఇండ్లకు నిరంతర విద్యుత్తును అందించే విధంగా ఏర్పాటు చేశారు అదే మాదిరిగా మంచినీటి సరఫరా కు. ఇబ్బంది లేకుండా 24 గంటల విద్యుత్ సౌకర్యం కలిగే విధంగా పెద్దమ్మ ఒర్రె వద్ద మంచినీటి బోరుకు నిరంతర విద్యుత్ సరఫరా ప్రక్రియను ఏర్పాటు చేశారు అంతేకాకుండా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అదనంగా గ్రామంలో మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నారు అలాగే గ్రామానికి మంచినీటి సరఫరా ఎప్పుడు అయ్యే విధంగా మానేరువాగులో మంచినీటి బావికి నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు శ్రీరామనవమి సందర్భంగా రథానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని. సెస్ ఎ .ఇ .పృథ్ పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు

**స్వస్తి వాచకంతో స్వాగతం పలికిన అర్చకులు**
**నాగిరెడిఅద్దాల మంటపంలో ఆశీర్వాదం అందజేత**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు గరిమా అగర్వాల్ స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్‌స్వామి వారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఆలయ అధికారులు, తదితరులు ఉన్నారు.

# అల్వాయిపేటలో పశు వైద్య శిబిరం



**వాస్తవం : అందోల్**

ఆందోల్ మండలంలోని అల్మాయిపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు టీకాలు, సాధారణ చికిత్సలు, లేగదూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఇందులో పశుసంవర్ధక శాఖ ఆందోల్ మండల పశువైద్యాధికారి డా. విహారిక మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకాలు ఇప్పించాలని, ఎద లక్షణాలు గుర్తించి ఎద సూదులు వేయించుకోవాలని అలాగే దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర లు కె.ఆర్. ప్రభు, పి నాగరాజ్. శంకరయ్య, సబార్డినెట్ ప్రతాప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

**గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి**
**వాస్తవం : జగదేవ పూర్**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను పీఏసీఎస్ చైర్మన్ఇంద్రసేనారెడ్డి మండల నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ కరుణాకర్, వివిధ పార్టీల అధ్యక్షులు నాయకులు బుద్ధ నాగరాజు, యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, గాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అమర రాము, శ్రీనివాస్ రెడ్డి ,అజీస్, మహేష్, చిరంజీవి, బచ్చలి భాస్కర్, బింగిమల్లేశం, ఆంజనేయులు గౌడ్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏ ఈ ఓ ఖలీల్, పిఎసిఎస్ సి ఓ రాములు, సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, మల్లేశం, బాలరాజు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరా మహిళా శక్తి చీరల రెండవ విడత ఆర్డర్‌లను

# అందించి కార్మికులకు ఉపాధి కల్పించాలి

**సిఐటియు ఆధ్వర్యంలో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌కి వినతిపత్రం**

**వాస్తవం : సిరిసిల్ల**



సిరిసిల్ల లోని ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్ర ఉత్పత్తి ని పరిశీలించడానికి గురువారం సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ రావడంతో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణలు వారిని కలిసి ప్రభుత్వం పవర్ లూమ్, అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించడంలో భాగంగా టేస్కో ద్వారా సిరిసిల్లలో ఉత్పత్తి చేయిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల మొదటి విడత ఆర్డరు ఇవ్వడం జరిగిందని, దీనివలన కార్మికులకు ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు వస్తున్నాయని, ఈ ఆర్డర్ ప్రారంభంలో కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం ఉత్పత్తిలో వేగం పుంజుకుందని, ఇప్పటికే దాదాపు 90 శాతానికి పైగా వస్త్రం ఉత్పత్తి పూర్తయినందున వెంటనే రెండో విడత ఆర్డరు కూడా ఇప్పించి సిరిసిల్లలో పవర్ లూమ్, అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించాలని వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఆ,సాములు,కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మెగా రక్తదాన శిబిరం

**మంథని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**వాస్తవం : మంథని**



అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంథని ఇన్స్పెక్టర్ పి.రాజు ఆధ్వర్యంలో మంథని పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసీపీ గోదావరిఖని ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే పవిత్ర కర్తవ్యం.పోలీస్ వారోత్సవాల సందర్భంలో ప్రజల భద్రత,సేవా భావం,ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రతీకగా ఇలాంటి కార్యక్రమాలు ప్రజలతో అనుబంధాన్ని పెంపొందిస్తాయి అన్నారు.రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మంథని పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛంద సంస్థలు రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ వారి సమక్షంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి దాతలు స్వచ్ఛందంగా ఇచ్చిన రక్తం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.ప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావం జరిగి మహిళలు చనిపోతున్నారని,ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోల్పోయి..సకాలంలో రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు.మానవసేవలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశామని,దాదాపు నాలుగు వందల మందికి పైగా దాతలు రక్తం ఇచ్చి విజయవంతం చేసినట్లు ఏసీపీ తపారు.మెగా రక్తదాన శిబిరంలో మంథని సీఐ బి.రాజు, ఎస్సై2సాగర్,ముత్తారం ఎస్సై రవి కుమార్,ఏఎస్సైలు సుదర్శన్,మల్లయ్య,కానిస్టేబుళ్లు దుబాసి రమేష్,రత్నం సురేందర్,అనిల్,రైటర్ నర్సయ్య,హెచ్ జీ మురళీ,రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని డీసీపీ కరుణాకర్, ఏసిపి ఏం.రమేష్,మంథని ఎస్సై డేగ రమేష్ అభినందించారు. అనంతరం డీసీపీ కరుణాకర్ చేతుల మీదుగా రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రం అందజేశారు.

### మూడు దశాబ్దాల నిర్లక్ష్యం

# 32వ వార్డును కబళించిన డ్రైనేజీ దుర్వాసన

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి**

**యాదాద్రి భువనగిరి : వాస్తవం**





భువనగిరి పట్టణంలోని 32వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రాంతమంతా దుర్వాసనతో విరుచుకుపడుతోంది. మూడు దశాబ్దాలుగా ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో మోరీలు కూలిపోయి, నీరు సరిగ్గా పారక స్థానికుల జీవనానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి అని ఒక ప్రకటనలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి తెలిపారు.స్థానిక ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. నిత్యం దుర్వాసనతో, మోరీలో నిల్వ నీటితో దోమలు, దుర్గంధం విరుచుకుపడుతున్నాయి.ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు పాత రేకులు వేసుకుని మనమే రోడ్డు మీద నడుస్తున్నాం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు తమ సొంతంగా పాత రేకులను వేసి డ్రైనేజీపై నడుస్తూ ప్రాణాలను పణంగా పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని డ్రైనేజీ మరమ్మతులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఇందిరా శక్తి చీరల ఉత్పత్తి యూనిట్ పరిశీలన



**వాస్తవం: సిరిసిల్ల**

సిరిసిల్లలోని ఇందిరా శక్తి చీరల యూనిట్ ని గురువారం సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పరిశీలించారు. యూనిట్ లో మహిళా శక్తి చీరలను ఉత్పత్తి చేస్తున్న ఆసాములు, కార్మికులతో మాట్లాడి వస్త్ర ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల వద్ద ఉన్న మహిళను కలిసి ఉత్పత్తి అవుతున్న మహిళ శక్తి చీరల పై వారి అభిప్రాయం తెలుసుకున్నారు.అదేవిధంగా సిరిసిల్లలోని వస్త్ర ప్రొక్యూర్మెంట్ గోదాం, ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టిజివిన్ సి ఓ జనరల్ మేనేజర్ ఎన్ వెంకటేశ్వర్ రావు, సహాయ సంచాలకులు జి రాఘవ రావు, డి ఆర్ డి ఓ శేషాద్రి,తదితర అధికారులు,ఇందిరా శక్తి మహిళలు పాల్గొన్నారు.

# సమయ పాలన పట్టదా



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండల కార్యాలయంలో ఈజీఎస్ అధికారులకు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. సిబ్బంది ఏప్పుడూ వస్తారో ఎప్పుడూ పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. గురువారం ఉదయం పదకొండు గంటలు అవుతున్న కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఆపరేటర్ నుండి ఏపిఓ వరకు ఒక అధికారి కానీ సిబ్బంది కానీ హాజరు కాలేదు. కార్యాలయంలో ఏపిఓతో పాటు టిఏ లు, సిసి, కంప్యూటర్ ఆపరేటర్ పనిచేస్తున్నారు. ప్రస్తుతం మొక్కలు నాటే పనులు కూడా జరగడం లేదు. పశువుల పాకలు, తదితర పనులు సాగుతున్నాయి. కాగా సిబ్బంది మాత్రం సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సంబధిత అధికారులు స్పందించి సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ఎల్లారెడ్డిపేట సత్సంగ సదనం

# 65వ వార్షికోత్సవ వేడుకలు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోఈ నెల 24వ తేదీ నుండి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడును ఈ వేడుకల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వాన పత్రిక ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డికి .పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌కు.భక్త సంఘం తరపున ధ్యాప దేవయ్య బండారి బాల్రెడ్డిలు గురువారం అందజేశారు, కార్తీక మాస ప్రతిరోజు భజనలతో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడును అన్న ప్రసాదం భక్తులకు ఎల్లారెడ్డిపేట మండలం వివిధ గ్రామాల నుండి ఆశ్రమకు పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించబడును.

# అక్కెపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

**ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన పెయ్యల అభిరామ్**

**వాస్తవం : మంథని**



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండల పరిధిలోని అక్కెపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షునిగా పెయ్యల అభిరామ్, ఉపాధ్యక్షునిగా చొప్పరి భరత్,ప్రధాన కార్యదర్శిగా మబ్బు ప్రభాస్,కార్యదర్శిగా పెయ్యల అనిల్,కోశాధికారిగా మబ్బు స్వరణ్,అధికార ప్రతినిధిగా ఎస్.కే చాంద్ పాషా,ప్రచార కార్యదర్శిగా గడ్డం రఘువరన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,గ్రామశాఖ అధ్యక్షులు పెయ్యల రమేష్,మాజీ సర్పంచ్ పెయ్యల గట్టయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,అనేక పార్టీ కార్యక్రమలలో పాల్గొని విజయవంతం చేసుకుంటూ ముందుకు వచ్చారని వారి యొక్క సేవలను కొనియాడుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం నూతన కమిటీలను ఏర్పాటుకు నిర్ణయం చేయడం జరిగిందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకత్వం ఏ అభ్యర్థిని నిర్ణయిస్తారో అభ్యర్థికి విజయం కోసం యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ అభ్యర్థి విజయానికి సపోర్ట్ గా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజల మన్ననలు పొంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ మిత్రులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోసం అవకాశాలు కల్పించడం కోసం నాయకత్వంతో మాట్లాడి యువకులకు అవకాశం కల్పించి వారి యొక్క విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేల్పుల నారాయణ,మబ్బుశంకర్,తిరుపతి,కనుకుట్ల శంకర్,శ్రీనివాస్,చొప్పరి నర్సయ్య,సదానందం,గాంధి,వేల్పుల రాజయ్య,గోవిందారపు కుమార్,మంథెన శంకర్, పాల్గొన్నారు.

# గ్రహణంతో జన్మించిన పిల్లలకు ఉచిత ఆపరేషన్

**వాస్తవం : డోర్నకల్**






గ్లోబల్ సంస్థ వ్యవస్థాపకులు ఎస్ డి జమీల్ ,అధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రహణం కారణంగా పెదవి చీలిక – అంగిలి చీలిక,తో జన్మించిన పిల్లలకు, పెద్దలకు విజయవాడలోని పిన్నమనేని సిద్దార్థ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌లో ఉచితంగా ఆపరేషన్ చేపిస్తున్నానని జమిల్ తెలిపారు తెలిపారు... ఇప్పటి వరకు సుమారు 500, పైగా ఆపరేషన్ చేపించానని చెప్పారు.ఈ సందర్భంగా జమీల్ మాట్లాడుతూ... నవంబర్ 21, నుండి 29, వరకు గ్రహణం కారణంతో జన్మించిన వారికి తెలంగాణలో ఉన్న ఉచితంగా విజయవాడలో ఆపరేషన్ సౌకర్యాలు ఉన్నాయని.. రవాణా ఖర్చుతో పాటు, బాధితులకు రూపాయి ఖర్చు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.. నవంబర్ 12, తారీఖున తొరి-ముర్రి, తో బాధపడేవారు ఉంటే డోర్నకల్ జైన్ భవనంలో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని జమీల్ విజ్ఞప్తి చేశారు..

# ఎస్సీ వెల్ఫేర్ బద్దెనపల్లిలో అవగాహన కార్యక్రమం

**వాస్తవం తంగళ్ళపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి మండలం బద్దనపల్లిలోని సంక్షేమ వసతి గృహంలో పిల్లలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా బాలులకు వారి హక్కుల గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు వినూత్న సంక్షేమ పథకాలను సంక్షిప్తంగా వివరించడం జరిగింది. అలాగే బాలల హక్కులు వారికి కల్పిస్తున్న వివిధ పథకాలను వివరించడం జరిగింది. అలాగే డ్రగ్స్ వలన కలిగే నష్టాలు డ్రక్స్ వలన కుటుంబంలో ఎలాంటి ఇబ్బందులు వస్తాయి కుటుంబ పరంగా సామాజికపరంగా ఆర్థికపరంగా ఎలాంటి నష్టాలు జరుగుతాయ అనేటువంటి విషయాల గురించి విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మ ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ప్రవంతి కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మొదలగువారు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



**జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలకు**

# గాయత్రీ విద్యార్థులు ఎంపిక



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

ఈ నెల తేది.18,19న కోరుట్లలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎ.లాస్య ప్రియ,ఎ.మహిమ, కే.తనీష్ 9వ తరగతి పెద్దపల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి,ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించారు.వీరు నవంబర్ మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల యొక్క ప్రతిభను,నైపుణ్యత శైలిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

**వాహనదారులకు ఇబ్బందులుగా మారిన**

# డబుల్ రోడ్డు నిర్మాణ పనులు



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

జూలపల్లి మండలం కాచాపూర్ నుండి పెద్దపల్లి వెళ్ళే వాహనదారులకు ఇబ్బందులు వెంకట్రావుపల్లి కాచాపూర్ మధ్యలో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు ఆగిపోవడంతో వాహనదారులకు,బస్సులకు బండ్లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోవడంతో వచ్చి వెళ్ళే వాహనాలకు దుమ్ము ధూళితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి,రోడ్ గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయి,ఆర్ అండ్ బి వ్యవస్థ,అధికారులు పట్టించుకోని కాంట్రాక్టర్ తో రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.ప్రధాన రహదారి కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి దాన్ని పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**వాస్తవం : వేములవాడ**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 6 వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూకలమర్రి ని సందర్శించి వ్యాస రచన నిర్వహణ ను పరిశీలించారు.విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలు అనే అంశం పై వ్యాస రచన నిర్వహించారు.ఇందులో మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నూకలమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# డీటీసీపీ నింబంధనలు లెక్కచేయని రియల్ మాఫియా

**మున్సిపల్, పర్యావరణ, రెవిన్యూ, అటవీశాఖ ఎన్ఓసిలు లేకుండానే వెలుస్తున్న వెంచర్లు**

**టి ఎల్ పి అనుమతులతో అమ్మకాలు**

**కోర్టు కేసులున్న భూముల్లో డెవలప్మెంట్ పనులు చేస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**వాస్తవం : తిరుమలగిరి**





తిరుమలగిరి మున్సిపాలిటి దినదిన అభివృద్ధి చెందుతున్నది. అలాంటి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వెంచర్లకు డిటిసిపి అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. వ్యవసాయం భూములను వెంచర్ చేయాలంటే పర్యావరణ శాఖ, రెవిన్యూ, అటవీశాఖల నుండి ఎన్ ఓ సి క్లియరెన్స్, మున్సిపల్ అధికారుల నుండి టౌన్ ప్లానింగ్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇక్కడ పరిస్థితితులు పూర్తి భిన్నంగా ఉన్నాయనేది వాస్తవం.ఈ మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రాజకీయ నాయకుల అండదండలతో తమ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారని స్థానికుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎలాంటి అనుమతులు పొందకుండానే వ్యవసాయ భూములలో రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ పనులు చేస్తూ ప్లాట్లు అమ్మకానికి పెట్టి డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి వెంచర్ లలో మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేస్తే ఏదైనా కారణాల వలన అనుమతులు రాకుండా ఆగిపోతే ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారనుంది. పక్కా ప్రణాళికతో ఏర్పడ వలసిన వెంచర్ల లో మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలు గాలికి వదిలేస్తు, అలసత్వం వహిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నట్టు ప్రజలు బహిరంగ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డి టి సి పి ఆమోదించిన లే అవుట్ ప్రకారం అనుమతులు రాకుండానే సుందరంగా తీర్చిదిద్దుతూ ప్లాట్లను ప్రజలకు అమ్ముచూపుతున్నారు. గతంలో కొన్ని రియల్ ఎస్టేట్ వెంచర్లలో అవకతవకలు జరిగి అమ్మిన ప్లాట్లనే తిరిగి అమ్మి డబుల్ రిజిస్ట్రేషన్ లు చేసిన పరిస్థితి. అట్టి వెంచర్ లలో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. వారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు. మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు సక్రమంగా వారి విధులను నిర్వర్తించకపోతే పేద, మధ్యతరగతి ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయే ప్రమాదం ఉన్నది. సంబంధిత అధికారులు రియల్ ఎస్టేట్ వెంచర్ల పైన దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. డిటిసిపి నిబంధనల ప్రకారం వెంచర్ల నిర్మాణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయా లేదా అనే దానిపైన పర్యవేక్షణ లేనందున కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే వారికి అధికారుల అండదండలున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అనుమతులు రాని వెంచర్ల పై దృష్టి సారించి డిటిసిపి నిబంధనల ప్రకారం సంబంధిత శాఖల నుండి ఎన్ ఓ సి అనుమతులు పొందిన తర్వాతనే వెంచర్లలో అభివృద్ధి పనులు గాని కొనుగోలు అమ్మకాలు లాంటివి జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, అనుమతులు పొందని వెంచర్లను తాత్కాలికంగా నిలిపివేసి నిబంధనల ప్రకారం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి డిజిఎం క్వాలిటీ

**వాస్తవం : రామగిరి**



కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం-3 ఏరియా క్వాలిటీ విభాగాధిపతి బి.వి.సత్య నారాయణ అన్నారు. రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్,గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3,ఎ.పి.ఎ, భూపాల పల్లి ఏరియాల కళాకారుల మధ్య రీజినల్ స్థాయి సాంస్కృతిక (కల్చరల్) పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను రామగుండం-3 ఏరియా క్వాలిటీ విభాగాధిపతి బి.వి.సత్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ కళలకు సంబంధించిన పోటీలను నిర్వహిస్తుందన్నారు.కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ,నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు.అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు,కోట రవీందర్ రెడ్డి,డివై పిఎం వి.సునీల్ ప్రసాద్,గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య,ఇతర నిర్వాహకులు,కళాకారులు పాల్గొన్నారు.

## ధైర్యం,సేవ.బలమని చరిత్రలో వ్రాసిన వీరులు



**వాస్తవం : ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్**

పోలీస్ అమరవీరుల జ్ఞాపక దినోత్సవం సందర్భంగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్లో విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులకు పోలీస్ విధులు చట్టాలు,పిటిషన్ పోలీస్ శాఖ కార్యకలాపాలు, నేరాల నివారణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర పై అవగాహన మేనేజ్మెంట్,ఫింగర్ ప్రింట్స్ రిసెప్షన్, స్టేషన్హౌస్ ఆఫీసర్, లాకప్, కోర్టు రూం, కంప్యూటర్ రూం,క్రైమ్ ఫైల్స్,పోలీసుల విధులు,అధికారాలు, షీటీమ్స్, సైబర్ మోసాలకు డయల్ 100 వెపన్స్ యొక్క ప్రాముఖ్యతను తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే వారి సందేహా లను కూడా తీర్చారు.ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఎస్సై ఉదయకిరణ్ ఎస్సై -2 లచ్చన్న సిబ్బంది,విశ్వభారతి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

### జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ

# ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలి

**వాస్తవం : చిగురుమామిడి**



మహాత్మా గాంధీ ఉపాధి హామీ ప్లానింగ్ ప్రాసెస్లో భాగంగా 2026-2027 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ గ్రామ సభను గురువారం రేకొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయ్ కుమార్ హాజరయ్యారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులు జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి పనులు కల్పించాలన్నారు.వ్యవసాయ భూములు ఉన్న రైతులు వ్యవసాయ భూమిలో ఉపాధి హామీలో భాగంగా పశువుల పాక నిర్మించుకోవచ్చని, వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి ఉపాధి హామీలో రోడ్డు నిర్మాణ పనులు చేసుకోవచ్చన్నారు.రైతులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉపాధి హామీ కూలీ డబ్బులు తమకున్న బ్యాంకు ఖాతాలలో జమ అవుతాయని,రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటాలని వాటిని సంరక్షించుకోవడంలో అందరి బాధ్యత ఉండాలన్నారు.మండల ప్రజలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిరణ్,ఏపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి జి అజయ్,ఫీల్డ్ అసిస్టెంట్ జి తిరుపతి,కారోబారి రాజు, మేటీలు,రైతులు,ఉపాధి హామీ కూలీలు,అధికారులు, గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.




# సీఎం మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

వాస్తవం : ఎండపల్లి

ముత్తునూరు గ్రామంలోని పంప్ హౌస్ పైప్ లైన్ల రిపేర్ పనుల కోసం రూ 81 లక్షలు మంజూరు చేయడం వ లన వెలుగటూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్ర హం వద్ద గురువారం ముత్తునూరు, రాంనూర్ , మొక్క ట్రావుపేట, గ్రామాల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సం క్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, చిత్రపటా లకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ ముత్తునూరు గ్రామంలోని పంపు హౌస్ పైప్ లైన్ల రిపే రు పనులు ఉన్నాయని గత కొద్ది రోజుల క్రితం మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి



ప్రత్యేక శ్రద్ధతో రూ 81 లక్షలు మంజూరు చేయించడం హర్షనీయమని అన్నారు. పైప్ లైన్లు రిపేర్ చేయడం ద్వారా పరిసర ప్రాంతాలైన ముత్తునూరు,రాంనూర్, ము కట్రావుపేట గ్రామాలకు చెందిన సుమారు 1632 ఎక రాల సాగుకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో వెలగటూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు ,రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# గోరక్షకులపై దాడులు సిగ్గుచేటు

గోవులను తరలించే వారిని రక్షిస్తున్న ప్రభుత్వం

ఈటెల రాజేందర్

వాస్తవం : రాజేంద్రనగర్

గోరక్షకులపై దాడులు జరగడం సిగ్గుచేటని సోను సింగ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. గోరక్షక్ సోను సింగ్ పై దాడి ఘటనను ఖండిస్తూ గురువారం హైదరాబాద్ డిజి పి ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన ఈటల రాజేందర్ ను, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇ న్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డిని గన్ పార్క్ వద్ద అడ్డుకొని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఈటెల రా జేందర్ మాట్లాడుతూ..గోమాతను పూజించే మన దేశం లో గోరక్షకులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయా రు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవు



లను తరలించే వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. మరోవైపు గో రక్షకులపై దౌర్జన్యాలు పెరిగాయని ఆగ్ర హం వ్యక్తం చేశారు. సమాచారం అందిస్తానని సోను సింగ్ ను రమ్మని కాల్పులకు తెగబడ్డ ఇబ్రహీంను పోలీ సులు వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇప్ప టికైనా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్యాక్స్ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను గురువారంరాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆ ది శ్రీనివాస్ ప్రారంభించారు. కష్టపడి పండించిన వరి ధా న్యాన్ని దళారీలకు పాలుకాకుండా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని,ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులను ఆది శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్ర



మంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రొండి రా జు,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణ శ్రీనివాస్,సింగిల్ విండో కార్యవర్గం, రైతులు పాల్గొన్నారు.

రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో

## పంట వివరాలు నమోదుచేసుకోవాలి



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం,తాటిపాముల గ్రామంలో వ్యవ సాయ అధికారి నాగేశ్వర్ రావు పత్తి పంటను పండిం చే రైతులకు పత్తి అమ్ముకొనుట గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పత్తి అమ్ముటకు రైతులు కపాస్ కిసాన్ యాప్ లో ఏ విధముగా స్లాట్ బుక్ చేసుకోవాలో తెలియజేశారు. అదేవిధంగా మొబైల్ నెంబరు లింకు లేని రైతులకు ఏ విధముగా మొబైల్ నెంబరు అప్డేషన్ కు మండల పరిధిలోని ఏఈఓ ల ను సంప్రదించవలసినదిగా సూచించారు. ఈ కార్యక్ర మంలో ఏఈఓ వెంకట్ రెడ్డి,ఇతర రైతులుపాల్గొన్నారు

జోగిపేట మార్కెట్ కమిటీకి

## 7.23 కోట్లు మంజూరు



చైర్మన్ జగన్మోహన్ రెడ్డి

వాస్తవం : ఆందోల్

వ్యవసాయ మార్కెట్ కమిటీ,జోగిపేటలో మక్త జగన్మో హన్ రెడ్డి,చైర్మన్ అధ్యక్షతన,మార్కెట్ కమిటీ, సాధార ణ సమావేశము జరిగింది. తెలంగాణలో ఎక్కడా లేని విధముగా జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ, కి పలు అభివృద్ధి పనులకు గాను 7.23 కోట్లు మంజూ రి చేసిన గణత మ ప్రియతమ నేత శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ,తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ,సైన్స్ టెక్నాలజీ శాఖామాత్యులకు దక్కుతుం దని తెలిపారు.చైర్మన్ , పాలక వర్గము ఈ సందర్భం గా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.పత్తి రైతులు అం దురు కపాస్ కిసాన్ యాప్ నుండి మొదట స్లాట్ బు క్ చేసి మీ అందుబాటులో ఉన్న జిన్నింగ్ మిల్లులలో పత్తి అమ్ముకోలని,తెలిపారు.రైతులు అందరు దళారుల ను ఆశ్రయించకుండా ప్రభుత్వ మద్దరు ధరకు పత్తి ని విక్రయించుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రచారం ముమ్మరం చేయాలి

బిఆర్ఎస్ పాలనలో అందిన పథకాలను గుర్తు చేయాలి

మాగంటి సునీత గోపినాథ్ గెలుపు ఖాయం మెజారిటీ మిగిలింది

జూబ్లీ హిల్స్ ప్రజలు మాగంటికి అండగా ఉన్నారు

బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో కేసీఆర్

వాస్తవం : జగదేవపూర్ మర్కూక్

కాంగ్రెస్ వైఫల్యాలను జూబ్లీహిల్స్ ప్రజలకు తెలియజేసేలా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు సైనికులుగా పనిచే యాలని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా వరకు మండలం ఎర్రవల్లి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు ఎ మ్మెల్యేలు ఎమ్మెల్సీలు నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో అని వార్యమైన ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపినాథ్ గెలు పుకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు ప్రతి ఒక్కరు కెసిఆర్ ల పనిచేయాలని కోరారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇ ప్పటికే గెలుపు ఖాయం చేశారని పార్టీ నేతలు ప్రజల వద్ద కు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మ రింత అవగాహన కల్పించేలా ప్రచారం చేయాలని సూచిం చారు.గెలుపు ఖాయమని మెజార్టీ కోసం ప్రతి కార్యకర్త ఒక కేసీఆర్ పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు.నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాల నతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల అయిందని జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ రౌడీషీటర్‌ను నిలబెట్టింది అన్నా రు.హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞానులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీషీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చి న అభ్యర్థిని చిత్తుగా ఓడించి జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైద రాబాదులో శాంతిభద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో అమలు చే సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి మనిషికి ప్రతి ఓటరుకు తెలిసేలా ప్రచారం చేయాలని చెప్పారు. బిఆర్ఎ స్ హయాంలో మానవీయ కోణంలో అమలు చేసిన సంక్షే మ పథకాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందు కు అమలు కావడం లేదని విషయాన్ని ప్రజలకు అర్థమ య్యేలా ప్రచారం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉం దన్నారు.కాంగ్రెస్ ప్రజలకు చేస్తున్న మోసాల పట్ల ఓటర్లకు



వివరించాలన్నారు. అలాగే పలు సూచనలు చేశారు. బిఆ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన ఏర్పడిందని చెప్పారు. క్షేత్రస్థా యిలో ఇప్పటిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధించి న అంశాల మీద అధినేతకు ఇన్చార్జులు వివరించారు. జూ బ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రపంచంలో నేను స్వయంగా పాల్గొం టానని చెప్పారు. సమావేశంలో ఉప ఎన్నికల కోఆర్డినేటర్లు మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు, శ్రీనివాస్ యాద వ్,మహమ్మద్ అలీ,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,సబిత ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, వేముల ప్రశాం త్ రెడ్డి, మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావులతో పాటు ఎమ్మెల్సీలు, జూబ్లీహిల్స్ కార్పొరేటర్లు బిఆర్ఎస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వాస్తవం : మంచిర్యాల**

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు,వంటశాల,మధ్యాహ్న భోజనం నాణ్యత,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు, ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.





అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో నిర్మాణ దశల వారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**శంకరపట్నం : వాస్తవం**

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గన్నేరువరం మండలంలో గురువారం గుండ్లపల్లి,గునుకుల కొండాపూర్,చీమలకుంటపల్లి,జంగపల్లి, హన్మాజీపల్లె,గోపాల్ పూర్,మాదాపూర్,గన్నేరువరం గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సీజన్ లో వరిధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.



రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్లాలని, తద్వారా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల వ్యవసాయ అధికారి జె.కిరణ్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యార్మీ షరీఫ్ పండుగ



**వాస్తవం : డోర్నకల్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో శనివారం గ్యార్మీ వేడుకలను స్థానిక ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ముందుగా ముస్లిం మత పెద్దలు ఉత్మాన మసీదులో దట్టీలు పూలు వేసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు...వేడుకల్లో భాగంగా మౌలాలిపహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లావద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు... పట్టణ పురవీధుల్లో గ్యార్మీ షరీఫ్ జెండాతో భారీర్యాలీ నిర్వహించారు.అనంతరం గౌసెపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు,దువ్వా చేపట్టారు.అనంతరం ముస్లిం మత పెద్దలు సుల్తాన్ హుస్సేన్,ఎండి అలీ ముద్దిన్,నాయకులు నయీం.ఇస్మాయిల్,జహంగీర్,అలీం,అజీం,ఆయూఫ్, ఖాదర్ బాబా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మౌలాన అబ్దుల్ కరీం,వాహెద్,అసీఫ్,సయ్యద్ ఖలీల్,ఎం.ఏ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నుండి ఇందిరమ్మ ఇళ్లకు అదనపు నిధులు


**బిజెపి తుంగతుర్తి జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్కీములను సద్వినియోగం చేసుకోవాలి**

**వాస్తవం అడ్డగూడూరు**

ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ కింద పేదలకు గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వానికి కొత్తగా కేంద్రం నుండి అదనపు నిధులను అందిస్తోందని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో పాటు, ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ల అనుసంధానం ద్వారా ప్రతి ఇంటికి అదనంగా రూ.39 వేలు లబ్ధిదారులకు అందనున్నాయి.ఈ నిర్ణయంతో పేదల సొంతింటి కల సులభంగా నెరవేరనుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కో ఇంటికి కేంద్రం నుంచి మొత్తం రూ. 1.11 లక్షలు లభిస్తాయని,ఇందులో ఇంతకు ముందు ఇస్తున్న పీఎం ఆవాస్ యోజన కింద రూ.72 వేలతో పాటు,అదనంగా ఉపాధి హామీ పథకం కింద రూ.27 వేలు,స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 12 వేలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.3.89 లక్షలు కలిపి,ఒక్కో లబ్ధిదారుడికి మొత్తం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని,ఇంటి నిర్మాణం పనుల ను లబ్ధిదారులు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 90 రోజు ల పాటు చేసుకోవచ్చు,దీని ద్వారా వారికి రోజుకు రూ.300 కూలీ లభిస్తుందని ఈ పథకాలను ప్రతి ఇందిరమ్మ ఇండ్లలబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిజామాబాద్,కోనరావుపేట,శివంగళపల్లి ఎగ్లాస్ పూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయలు ఎల్లయ్య,తహశీల్దార్ వరలక్ష్మి,పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరోజ్ పాషా,సొసైటీ డైరెక్టర్ లు రంగారెడ్డి,రమేష్ రెడ్డి,రమా,ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరి,రామచంద్రం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాళ్లపల్లి ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింభయ్య,మల్లారెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గొట్టె రుక్మిణి,మాజీ ఎంపీటీసీ నరసింహ చారి, మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్,ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**రైతులకు అందుబాటులో కేంద్రాల ఏర్పాటు,దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దు**

వాస్తవం : రుద్రంగి



రుద్రంగి మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో మొక్కజొన్న డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా గురువారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొక్కజొన్న క్వింటాలకు 2400 మద్దతు ధర ఉందని,ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389,సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని,ధాన్యం తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలకల తిరుపతి,సంబంధిత అధికారులు,నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి గట్ల మీనయ్య,గంగ నరసయ్య,తర్రే లింగం,పల్లి గంగాధర్,ధర్నా మల్లేశం,గడ్డం స్వామి,గండి నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తూచ్.. ఆ అనుమతులు చెల్లవు..!

**గ్రామపంచాయతీకి భారీ గండి**

**కాసాల గ్రామ 12వ వార్డులో గ్రామపంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం**

**నిర్మాణంల్లో తప్పులుంటే జరమానాలు వేస్తే సరిపోదా**

హత్నూర : వాస్తవం



హత్నూర మండలం కాసాల గ్రామ పంచాయతీ 12 వార్డులో ఎటువంటి పర్మిషన్ లేకుండా సెలార్ నిర్మాణాలను జరిపించడం ఆనవాయితీగా మారుతున్నాయి. పర్మిషన్ తీసుకున్న దానికన్నా మించి నిర్మాణాలు చేస్తున్నప్పటికీ కూడా గ్రామపంచాయతీ ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడమే వారి యొక్క ఆగడాలకు అంతమే లేకుండా పోయింది. మమ్మల్ని ఎవరు ఆపేది మాకు పర్మిషన్ అవసరం లేదు మేము మాకు నచ్చిన విధంగా నిర్మాణాలు చేసుకుంటాం అన్న విధంగా అక్రమ కట్టడాలను నిర్మిస్తున్న వారు యొక్క చర్యలు ఆ విధంగా ఉన్నాయి. జిల్లాలో నియోజవర్గంలో  మండలంలో అనే కాదు ఏదో ఒకచోట ఏదో ఒక విధంగా వారు తీసుకున్న పర్మిషన్లకు మించి నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అధికారులు నామమాత్రం చర్యలే ఉపేక్షిస్తున్నారు. తప్ప శాశ్వతంగా ఇంకొక ఆ విధంగా జరపకుండా కఠిన చర్యలు తీసుకున్న ఉద్దేశం ఏ అధికారికి లేనట్టు అనిపిస్తుంది. అధికారుల నిర్లక్ష్యం ఇప్పటికైనా ప్రభుత్వం నిబంధనల ప్రకారం బహులంతస్తులు కట్టుకోవాలని కాసాల గ్రామ ప్రజలు తెలిపారు. కానీ అటువంటి నిబంధనలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా పేక మేడలు కట్టిన విధంగా మేడలు కట్టుకుంటూ పోతున్నారు. అయినప్పటికీ కూడా పంచాయతీరాజ్ గ్రామపంచాయతీ అధికారులు పత్రిక కథనాలకు స్పందించాం అని అనిపించుకోవడానికి తప్ప శాశ్వతంగా కట్టిన వారిపై న చర్యలు తీసుకున్న ఉద్దేశం ఏ మాత్రం కనిపించట్లేదు అనటానికి నిదర్శనమే వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం అధికారులు ఇకనైనా మేల్కొండి ఇలాంటి అక్రమ నిర్మాణం దారులపై కొరడా ఝులిపించకపోతే గ్రామపంచాయతీకి నష్టం వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

గ్రామ పంచాయతీ నుండి నిర్మాణం నిమిత్తం అనుమతి తీసుకుంటే ఆ అనుమతి రెండు సంవత్సరాల వరకు వర్తిస్తుంది. ఒకవేళ రెండు సంవత్సరాలు ముగిసిదంటే రెన్యువల్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ అనుమతి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మూడు వందల గజాల విస్తీర్ణం స్థలంలో జి ప్లస్ టు వరకు మాత్రమే నిర్మాణం చేసుకునే నిబంధన ఉంటుంది. ఆపై విస్తీర్ణం గల నిర్మాణాలకు హెచ్ఎండిఏ అనుమతులు తప్పనిసరి. ఈ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణాలు సాగించుకోవాలి. కానీ జి ప్లస్ టుకి ఇచ్చిన పర్మిషన్ జి ప్లస్ సెల్లార్ సెల్లార్ త్రీ కి కట్టిన బిల్డింగ్ కి తక్షణ నోటీసులు ఇచ్చి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.













# ఏటా 5 లక్షల మంది రైతులకు విత్తనాల పంపిణీ

## ప్రొఫెసర్ ఎం.కోదండరాం

వాస్తవం : రాజేంద్రనగర్

చిన్న రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కొత్త వ్యవసాయ విధానం రావాలని ప్రొఫెసర్ ఎం కోదండరాం ఆకాంక్షించారు.గురువారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యని ఆయన అభినందించారు.ఏడాది ప్రగతి నివేదికను యూనివర్సిటీ అధికారులు విడుదల చేసి వీడియోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమానికి, రైతాంగానికి, వ్యవసాయ రంగానికి విడదీయరాని సంబంధం ఉందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉండేదని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో సన్న, చిన్న కారు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని విధానాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. అనేక సాంప్రదాయ పంటలు కనుమరుగయ్యాయని మార్కెట్ మాయాజాలంలో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతాంగానికి సరైన సూచనలు, సలహాలు ఇస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థని గాడిన పెట్టవలసిన



అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ గురుతర బాధ్యత వ్యవసాయ విశ్వవిద్యాలయం పై ఉందని కోదండరాం అభిప్రాయపడ్డారు.అనంతరం ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ.మేధస్సే పెట్టుబడిగా విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంచడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక సాయంగా 450 కోట్ల రూపాయలు ఇవ్వవలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రికి ప్రతిపాదనలు పంపామన్నారు. అదే విధంగా నాబార్డు, జైకా వంటి సంస్థల నుంచి 850 కోట్ల రూపాయల సాయం ఇప్పించే ఏర్పాటు చేయవలసిందిగా కూడా ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు. రానున్న మూడు ఏళ్లలో ప్రతి ఏటా 5 లక్షల మంది రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో హార్టికల్చర్ లో బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులని 30- 40 సీట్లతో వచ్చే ఏడాది ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. అలాగే డిజిటల్ అగ్రికల్చర్ లో ఎంటెక్ కోర్సుని కూడా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్. విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంపత్ కుమార్,సాయి కుమార్,సంతోష్ కుమార్,బోధన,బోధనేతర ఉద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ పవన్ చంద్రారెడ్డి,శ్రీనివాస్ యాదవ్‌తో పాటు డాక్టర్ వాసుదేవ్,పూర్వ విశ్వవిద్యాలయ అధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారిని సత్కరించారు.

# ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి

**వారికి బ్యాంకు ఖాతా, లింకేజీ కల్పించాలి**

**మహిళల అక్షరాభ్యాసం పూర్తి చేయాలి**

**పేద గర్భిణీ, పిల్లలను దత్తత తీసుకోవాలి, పౌష్టికాహారం అందించాలి**

**సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేయించాలి**

**సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**సెర్ప్ ఉద్యోగులతో సమీక్ష**

**బిహాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాలో సభ్యురాలుగా ఉండాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. జిల్లాలోని సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరయ్యారు.ముందుగా పలువురికి పోషకాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడారు. సెర్ప్ ప్రతిజ్ఞ ప్రకారం అందుకున్న విజయాన్ని అందరికీ పంచుదాము అనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద పేద మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానాలకు తీసుకెళ్లలనేదే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోని పేద మహిళలు మహిళా స్వయం సహాయక సంఘాల్లోచేర్పించాలని,వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్థికంగా ఎదిగేలా మద్దతు ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జీలకు భవనాలు ఉండాలని, సభ్యులందరూ అక్షరాభ్యాసం పూర్తి చేయాలని,వృద్ధ మహిళల,దివ్యాంగుల,కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్,సోలార్ పవర్ యూనిట్,మండలానికి ఒక ఆర్టీసీ బస్సు ఇప్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పేద గర్భిణీలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలను దత్తత తీసుకుని వారికి పోషకాహారం అందించాలని పిలుపు ఇచ్చారు. ఎస్ హెచ్ జీలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేలా చూడాలని ఆదేశించారు. దీంతో మిగతా వారికి బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రుణాల రికవరీలో జిల్లా రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. రానున్న ఉగాదిలోగా జిల్లాలోని మహిళలందరూ కనీసం చదువుకొని తమ బ్యాంకు ఇతర అన్ని కార్యకలాపాలు పూర్తి చేసుకునేలా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. ప్రతి పేద మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలు





గా చేరాలని,వారు ఆర్థికంగా ఎదగాలని, విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని మహిళా సంఘాలకు 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించామని, పేద ఎస్ హెచ్ జీ సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు ఇప్పటిదాకా ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున మొత్తం రూ. 10 కోట్లు ఇచ్చామని, వీఓ బిల్డింగ్స్ నిర్మాణానికి కృషి చేస్తామని,పెట్రోల్ బంక్,సోలార్ పవర్ యూనిట్ ఇతర పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్,డిఆర్ డిఓ శేషాద్రి అడిషనల్ డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధానకార్యదర్శిగా,కలువల సామెల్,అబ్రహం

వాస్తవం : మంథని

మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) అధ్యక్షులుగా కలువల సామెల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం మంథని మండలం సిరిపురం గ్రామంలోని సెనగోగు ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్,జాన్ పాల్ ల నేతృత్వంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా సుందిళ్ల అబ్రహం,ఉపాధ్యక్షులుగా ఆరుముల్ల ఎలీషా,సహాయ కార్యదర్శిగా అక్కపాక జోసెఫ్,కోశాధికారిగా మంథని మార్కు,కార్యనిర్వాహక సభ్యులుగా దూడ మహేష్,నిట్టూరి సత్ కిర్తి,పాస్టర్ కృపావరం కన్నూరి,వి.దేవిడ్ కన్నూరి మోజెష్ పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇల్లుకు రూ.4లక్షలు జమ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలలో మూడు దఫాలుగా లబ్ధిదారుల ఖాతాలో జమ,హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం.అందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సుమారు 84 ఇండ్లు నిర్మాణం అవుతున్నాయి. ఇదే గ్రామానికి చెందిన వల్లకాటి మానస రాజు,సుంకి సంధ్య ప్రకాష్,ఆడెపు గీత అజయ్, చింతచింది సంజీవ్ తదితర లబ్ధిదారులకు మూడు దఫాలుగా రూ. నాలుగు లక్షలు వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేసింది. దీంతో లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.తమ ఇండ్లు పూర్తి అయిన వెంటనే మరో లక్ష జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి

టీం వర్క్ చేయాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలనిజిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు.ఇంచార్జి కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ....అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు.అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బోరబండలో అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపుకై పర్యటించిన మంత్రి సీతక్క

వాస్తవం : జూబ్లీహిల్స్




బోరబండ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) స్వరాజ్ నగర్ లో గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వచ్చే నెల 11 వ తారీకు న ( నవంబర్ 2025) జరిగే ఉప ఎన్నిక లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపుకై కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారం అభ్యర్థి వి.నవీన్ యాదవ్ సమక్షంలో పర్యటించారు మంత్రి సీతక్క.ఈ కార్యక్రమం బోరబండ కార్పొరేటర్ బాబా పసియుద్దిన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ హస్తం గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు వి.నవీన్ యాదవ్తో కలిసి బాబా ఫసియుద్దీన్ సమక్షంలో మంత్రి సీతక్క గల్లీ గల్లీ,టీ స్టాల్స్,చిరు వ్యాపారులు,అన్ని షాపుల యజమానులను,సామాన్య ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాల కరపత్రాలను పంచారు కార్నర్ మీటింగ్లో బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,కార్యక్రమాలగురించి స్థానిక ప్రజలకు తెలిపి సోదరుడు నవీన్ యాదవ్ని గెలిపించాలని కోరారు

## సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు ఘన సన్మానం

వాస్తవం : గోదావరిఖని



సింగరేణి ఆర్జి-3 ఏరియా ఓసీపీ-1 కన్వేయర్ ఆపరేటర్,సింగరేణి సీనియర్ కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను ఘనంగా సన్మానించారు. సెంటినరీ కాలనీలోని సీఈఆర్ క్లబ్లో గురువారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆర్జి-3, భూపాలపల్లి ఏరియా ప్రాంతీయస్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా, సింగరేణి మాజీ క్రీడా, కళాకారుడు, నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో రెండు ఏరియాల కళాకారులు రాధాకృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోటీలకు న్యాయనిర్ణేతగా హాజరైన ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కే.స్వామి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ మాట్లాడుతూ రాధాకృష్ణ క్రమశిక్షణ,ప్రతిభ కలిగిన క్రీడాకారుడు, కళాకారుడని పేర్కొన్నారు. 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ వంటి క్రీడల్లో రాణించి, కోల్ ఇండియా స్థాయి పోటీలలో పలు పతకాలు సాధించారని, అలాగే సాంస్కృతిక రంగంలో జానపద, లలిత గీతాలు, గజల్ గాయకుడిగా కూడా ప్రతిభ కనబరచారని ప్రశంసించారు. రానున్న ఏప్రిల్లో ఉద్యోగ విరమణతో ఒక మంచి కళాకారుడిని కోల్పోవడం బాధాకరమైనప్పటికీ, అది ప్రతి ఉద్యోగి జీవనంలో అనివార్యమని పేర్కొన్నారు.కాగా ఈ ప్రాంతీయస్థాయి సాంస్కృతిక పోటీలలో కళాకారుల అద్భుత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్,కల్చరల్ కో ఆర్డినేటర్స్,కళాకారులు అంజి,దేవయ్య,కె.ఎల్.ఎన్. ప్రసాద్,సదానందం,తాళ్లపల్లి నారాయణ,అడిచర్ల శ్రీనివాస్, మహేందర్, రాయమల్లు, మేజిక్ రాజా తదితరులు పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.







జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

